జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శుక్రవారం 3, జనవరి 2025 పేజీలు 9



## ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా నియమాలను పాటించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి బ్యూరో జనవరి 2 (ప్రజా జ్యోతి) ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రహదారి భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఐడిఓసి కార్యాలయంలో రవాణా శాఖ ఆద్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం 2025 గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. రోడ్డు భద్రతా శిక్షణలో భాగంగా వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని, డిఆర్డీఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్, రెజ్లింగ్ పోటీలు

3 లో..




### పరిశీలించిన సీఎంఓ ఓఎస్డీ
### రెజ్లింగ్ లో హనుమకొండకు ఏడు పతకాలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 02, ప్రజా జ్యోతి రాష్ట్రస్థాయి సీఎం కప్ అథ్లెటిక్స్ రెజ్లింగ్ పోటీలు గురువారం ముగిసాయి. స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో గత మూడు రోజులుగా జరిగిన పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి దాదాపు 2వేల మంది ఈ పోటీలో పాల్గొన్నారు. గురువారం ఈ పోటీలను ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్డీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. అథ్లెటిక్స్ రెజ్లింగ్ పోటీలను వీక్షించారు.

# మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి



### జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా

వరంగల్ సిటీ, జనవరి 2(ప్రజాజ్యోతి): మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై పండ్ల మార్చంటస్, మార్కెటింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు.

7లో..

# మాజీ ఎంపీపీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరూరి



**వర్ధన్నపేట జనవరి 02 (ప్రజా జ్యోతి ):** : వర్ధన్నపేట మాజీ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మిని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే బీజేపీ నాయకులు అరూరి రమేష్ పరామర్శించారు. హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతున్న మాజీ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మిని గురువారం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఆయన వెంట కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి,ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ కొయ్యాడ రాజు, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలి



**తొర్రూరు, జనవరి 2 ( ప్రజా జ్యోతి )**

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలని టి యు సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. టీయసిఐ ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్ మున్సిపాలిటీలో చైర్మన్ రామచంద్రయ్య కు ఒక వినతిపత్రం ఇచ్చారు. ఐదు నెల ఏరియర్స్ పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు కట్ అవుతున్న అకౌంట్లో జమ కావట్లేదని భవిష్యత్తులో కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. గత పది నెలలుగా కార్మికులకు ఇవ్వాల్సిన సబ్బులు కొబ్బరి నూనెలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకటో తారీకున ప్రభుత్వ ఖజానా నుండి మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని అన్నారు. తొర్రూరు పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో కార్మికులకు పని భారం పెరిగిందని, అదనపు సిబ్బందిని నియమించి పని భారం తగ్గించాలని అన్నారు. పై సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పాలకమండలి పూనుకోవాలని లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో శీను శంకర్ జంప, టీయూసీఐ తోరూర్ ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాష్ట్ర నాయకులు అరవపల్లి వెంకన్న మంగళపల్లి ప్రసాద్, బిక్షపతి, శ్రీకాంత్, మురళి, నవీన్ ,ప్రవీణ్, నరసమ్మ తదితరులుపాల్గొన్నారు.

........సివిల్ సప్లై హమాలీల సమ్మెకు మద్దతు....... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా సివిల్ సప్లై హామాలీలు సమ్మె చేస్తున్నారని వారికి టియుసిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూరులోని సివిల్స్ సప్లై పాయింట్ వద్ద రవి మద్దతుగా కార్మికుల ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ తొర్రూరు ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య సివిల్ సప్లై హమాలిస్ పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

## ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యే కు వినతిపత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు





**ఇనుగుర్తి జనవరి 02(ప్రజా జ్యోతి):** నూతనంగా ఏర్పడ్డ ఇనుగుర్తి మండలానికి అన్ని శాఖల కార్యాలయాల ఏర్పాటు ఎంత ముఖ్యమో అదేవిధంగా రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు,సహాయ సహకారాలు అందించే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు కూడా అంతే ముఖ్యమని భావించి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరెల్లి సతీష్ కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కూరెల్లి సతీష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ ఇనుగుర్తి మండలంలోని కొన్ని గ్రామాలు కేసముద్రం,నెల్లికుదురు పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఉన్నాయన్నారు.ఇనుగుర్తి మండల కేంద్రం నుండి 2 పిఎసిఎస్ డైరెక్టర్లు మరియు కోమటిపల్లి,చిన్న ముప్పారం,చిన్న నాగారం నుండి 6 పిఎసిఎస్ డైరెక్టర్లు మొత్తం కలుపుకొని 8 పిఎసిఎస్ డైరెక్టర్ల స్థానాలు ఉన్నాయని వీటన్నిటిని కలుపుకొని ఇనుగుర్తిలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మురళి నాయక్ మరియు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారికి వినతి పత్రాలు అందజేశామన్నారు.అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జిల్లా కలెక్టర్ కు సిఫారసు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,కాలేరు శివాజీ,బైరు అశోక్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్లు కొట్టం మహేందర్ రెడ్డి,నూనవత్ శ్రీనివాస్,బీరం గోపాల్ రెడ్డి,కామిని సురేష్,బానోత్ ఈరన్న,ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రామావత్ కీమా,ఏర్పుల నరసింహా మరియు తదితరులు పాల్గొన్నారు



# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఐనవోలు జనవరి 02 (ప్రజా జ్యోతి ): పలు మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మడికొండ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు మామ రాజారపు మల్లయ్య అనారోగ్యంతో మరణించగా గురువారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు మృతుడి స్వగృహానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఐనవోలు మండల కేంద్రంలోని శతనాల పుష్పలత,బరిగెల రత్నం,కత్తుల నాగలక్ష్మి మరణించగా బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పున్నేలు గ్రామానికి చెందిన జిల్లా గోపీ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం నిర్వహించిన దశదిన కార్యక్రమంలో పాల్గొని మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్,ఎస్టి సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్,మాజీ ఎంపిటిసి బొల్లెపల్లి మధు గౌడ్,మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా,ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు యాకర సాంబయ్య,మండల అధికార ప్రతినిధి కొత్తూరి సునీల్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగెల భాస్కర్,ఇల్లందుల సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీల రేట్ల జిఓ అమలు చేయాలి

## – సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, నల్లు సుధాకర్ రెడ్డి

**మరిపెడ,జనవరి02(ప్రజాజ్యోతి)**

సివిల్ సప్లైహమాలీ రేట్ల జీవో ఏడాది కావస్తున్నందున ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మరిపెడ శాఖ ఆధ్వర్యంలో గోదాం ముందు జరిగే నిరవధిక సమ్మెను సుధాకర్ రెడ్డి సందర్శించి వారికి పూర్తి మద్దతు తెలుపి,మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారిరేట్లను తప్పనిసరి పెంచాలనేటువంటి జీవోను పెంచకుండా రెండు సంవత్సరాలు అయిపోయి మూడో సంవత్సరం అయినప్పటికీ ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం పెడచెవిన పెట్టడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని,సివిల్ సప్లై హమాలీ కార్మికులను 410 జీవో ప్రకారం నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతి హమాలి కార్మికునికి ఈఎస్ఐ కార్డు,దిగిపోయిన హమాలి కార్మికునికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని,పనిచేస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే బీమా సౌకర్యం ఉచితంగా కల్పించాలనే డిమాండ్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్,తురక రమేష్, ఎల్లుట్ల నారాయణ మల్లేపాక యాకన్న,అంజి,వెంకన్న రమేష్,టి వెంకన్న,నల్ల కార్తీక్,సురుగు వెంకటేష్ పి రమేష్,హనుమంతు,వీరన్న,మధు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం





**శరణు ఘోషతో దద్దరిల్లిన ఆలయ ప్రాంగణం...**

**పరకాల, జనవరి 02 , ప్రజా జ్యోతి.**

పరకాల పట్టణంలోని హరి హరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 13వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు భక్తి పారవశంతో భజనలు చేస్తూ స్వామికి మహా పడిపూజ నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు మాణిక్యం బాపూరావు గురుస్వామి ఆధ్వర్యంలో అఖిల్ శర్మ, దత్తు అర్చకులతో పరకాల పట్టణానికి చెందిన కానుగుల గోపీనాథ్ దంపతులు మహా పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, ఆలయ చైర్మన్ సాయిని దేశపతి, అయ్యప్ప స్వాములు దంచనాల రాజు, చాట్ల రజినీకాంత్, ఎండిగ శ్రీనివాస్, శనిగిరం శ్రీనివాస్, సంఘ పురుషోత్తం , ఎదుల రమేష్, ఐలీ విజయ్, కుక్కల విజయ్ కుమార్, వీర్ల విజయ్, టీఆర్ఎస్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి, శనగరపు నవీన్, కౌన్సిలర్ మడికొండ సంపత్, సనత్ కుమార్ పటేల్ పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ , రెజ్లింగ్ పోటీలు







మొదటి పేజీ తరువాయి

గత కొన్ని రోజులుగా హనుమకొండల జరుగుతున్న సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ గురించి జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులను సీఎం కప్ పోటీల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు సమకూర్చిన భోజనాన్ని ఆయన ప్రత్యేకంగా పరిశీలించడం కాకుండా భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడాకారులకు అందించిన వసతి సౌకర్యాలపై కోచ్ లు మేనేజర్లను అడిగారు. వీరితో పాటు డీసీపీ దేవేందర్ రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు కె.సారంగపాణి, మహ్మద్ కరీం, ఎన్ఐటి ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డా.రవికుమార్ లు పాల్గొన్నారు.

**హనుమకొండ రెజ్లర్ల హవా...** రాష్ట్రస్థాయి సీఎం కప్ రెజ్లింగ్ లో హనుమకొండ జిల్లా రెజ్లర్ల హవా కొనసాగింది. రెజ్లర్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి 4 స్వర్ణ , ఒక రజతం, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. సబ్ జూనియర్ 60 కేజీలో వి. గణేష్ స్వర్ణం, 53కేజీలో బి.అంజలి, 48 కేజీల విభాగంలో ఎస్.అర్జున్ సాగర్ కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. జూనియర్ బాలికల 50 కేజీల విభాగంలో బి. ప్రణవి, 59 కేజీలో జె.చిన్ని , 61కేజీలో కొర్ర అఖిల్ స్వర్ణ పతకం సాధించగా, 57కేజీలో ఎ.రాహుల్ రజత పతకం కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను హనుమకొండ జిల్లా క్రీడల యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, వరంగల్, హనుమకొండ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు వై.సుధాకర్, షేక్ రియాజ్, కోచ్ లు కందికొండ రాజు, ఎం.జైపాల్ లు అభినందించారు.

# ఎల్లాపూర్ రైతుల సమిష్టి శ్రమదానం

**పెద్ద కెనాల్ లో జెసిబి తో చెత్త తిలగించిన రైతులు**

**హసన్ పర్తి, జనవరి-02(ప్రజాజ్యోతి):**



ఎల్లాపూర్ రైతుల తెలిపిన విధంగా పెద్ద కెనాల్ నుండి ఎల్లాపూర్ చెరువుకు నీళ్లు రావడం లేదని పలువురు తెలపడం జరిగింది. రైతులందరూ కలిసి ఈరోజు పిల్ల కాలువ లో ఉన్న చెత్తాచెదారంను జెసిబి తో తొలగించడం జరిగింది. ఇప్పుడు ఎల్లాపూర్ చెరువులోకి నీళు వస్తున్నాయి. వచ్చిన నీరును తూములు తీసి వృధా చేయకుండా యాసింగి పంటకు నీరు సరిపోయేలాగా రైతులు మరియు ఎల్లాపూర్ గ్రామ ప్రజలు సహకరించగలరని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు భాష బోయిన కుమారస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గోవు బుచ్చిరెడ్డి, మెట్టు చంద్రారెడ్డి, మాడిశెట్టి రాజు, ఎర్ర సురేందర్, బొద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, దాది రంజిత్తదితరులు ఉన్నారు.



# బిజెపి పటిష్టతకు కృషి చేయాలి..

**దామెర, జనవరి 02, ప్రజా జ్యోతి.**

దామెర మండల ముఖ్య నాయకుల సమావేశం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కాచం గురు ప్రసాద్ నేతృత్వంలో మండల అధ్యక్ష ఎన్నికల కోసం ఆశావాహుల నుండి అప్లికేషన్లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పూర్తి సమయం ఇవ్వాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని బలపరచడం కోసం కార్యకర్తలు సమయాన్ని కేటాయించి మండలంలో పార్టీని పటిష్ట పరచాలని కోరారు. ఎవరు అధ్యక్షులైన అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునివ్వడం జరిగింది. పార్టీ నిర్ణయానికి కట్టుబడి భేద అభిప్రాయాలు లేకుండా నియోజకవర్గంలోనే మండల పార్టీ ముందు ఉండే విధంగా ప్రతి వ్యక్తి ప్రయత్నం చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గంకిడి బుచ్చిరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టే రమేష్, మండలంలోని శక్తి కేంద్ర ఇన్చార్జీలు బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## దాస్యం కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు

**హసన్ పర్తి,జనవరి-02(ప్రజాజ్యోతి):**



హన్మకొండ జిల్లా %ఎతీం% పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇందులో డా.బండి రజిని కుమార్ బి ఆర్ ఎస్ హసన్పర్తి మండలం పార్టీ ప్రెసిడెంట్, మాజీ సర్పంచ్ బయ్యాగాని శ్రీనివాస్, అల్లా రవీందర్ సీనియర్ నాయకులు మరియు పోగుల రమేష్ ఉన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

**వర్ధన్నపేట జనవరి 02 (ప్రజా జ్యోతి ) :**

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డిని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి టీజీ క్యాబ్ నూతన సంవత్సర క్యాలెండర్,డైరీని అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, డైరెక్ట ర్లు బోజారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, రమేష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ



**వాజేడు, జనవరి 02, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోగల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డిఎం%ఉ%హెచ్ఓ కోరం క్రాంతి కుమార్ గురువారం ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అదేవిధంగా నిర్మాణంలో ఉన్న వెయిటింగ్ రూమ్ ను పరిశీలించారు. అనంతరం డిప్యూటీ డిఎం%ఉ%హెచ్ఓ క్రాంతి కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, గ్రామాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కొమరం మహేందర్, సబ్ యూనిట్ అధికారి వాసం నరసింహారావు, హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ భాగ్య లక్ష్మి, శిరీష, తదితరులు ఉన్నారు.

# పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పోరాడుతుంది





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 02 , ప్రజా జ్యోతి.** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గురువారం రోజున బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏదాది కాలంలో పార్టీని, పార్టీ శ్రేణుల్ని అక్రమ కేసుల నుంచి కాపాడడంలో లీగల్ సెల్ ఎంతో కృషి చేసిందని, పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ లీగల్ సెల్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది. పేద ప్రజల పక్షాన ప్రభుత్వం పై పోరాడడంలో లీగల్ సెల్ ముందుంటుంది. సమర్థవంతమైన అడ్వకేట్లు లీగల్ సెల్ ను ముందుండి నడపడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ సభ్యులను ఆయన అభినందించారు , వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, కమిటీ సభ్యులు శివరాజ్, జనార్దన్ గౌడ్, శ్రీరామ్ కిరణ్, రవి, వేణు పటేల్, శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు పులి రజనీకాంత్, వెంకన్న, నయీముద్దీన్, వెంకటేశ్వర్లు, ఉడుతల సారంగపాణి, కుసుమ లక్ష్మీనారాయణ జానకి రాములు, రమేష్, సుంచు కృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోటస్ నేషనల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 02 , ప్రజా జ్యోతి.** గౌతమి నగర్ డాక్టర్స్ కాలనీలోని లోటస్ నేషనల్ స్కూల్ లో విద్యార్థుల సృజనాత్మక శక్తిని ఉత్సాహాన్ని వెలికితీస్తూ జరిగిన 20వ వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ ఆర్. ఉమా రెడ్డి (అగ్రికల్చర్ యూనివర్సిటీ), టి గోపి (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ) పాల్గొని పాఠశాల కార్యక్రమాలను అభినందిస్తూ నేటి సమాజానికి అనుగుణంగా ఆటపాటలతో కూడిన విద్య, క్రమశిక్షణతో కూడిన అలవాట్లు, ఇంటిని తలపించే పాఠశాల వాతావరణం అమ్మ ఒడిలాంటి కమ్మని పాఠశాల ఒడిలో ఉన్నట్లుగా ఉంది అని అన్నారు. సీబీఎస్ఈ విద్యతో పాటు వివిధ రంగాలలో విద్యార్థుల్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకి దేవి కార్యక్రమాలను విజయవంతం చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, పాఠశాల అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

# అటెండర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయులు

**పాలకుర్తి జనవరి 03( ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా అటెండర్ గా పనిన కన్నెబోయిన రమేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన కుటుంబానికి మండల ఉపాధ్యాయులు 60 వేల రూపాయల పోస్ట్ ఆఫీస్ కెవిపి ఫిక్స్ బాండ్ ను వారి కుటుంబ సభ్యులకు గురువారం ఎం ఈ ఓ పోతుగంటి నరసయ్య, చిదరాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# మృతుల కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 02, ప్రజా జ్యోతి.** ఐనవోలు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మడికొండ మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు మామ రాజారపు మల్లయ్య అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం ఐనవోలు మండల కేంద్రం లోని శతనాల పుష్పలత, బరిగేల రత్నము, కత్తుల నాగలక్ష్మి మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం పున్నేల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా గోపి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్ ఎస్టి సెల్ సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరకంటి మోహన్, మాజీ ఎంపిటిసి మధు, మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు యాకర సాంబయ్య, మండలఅధికార ప్రతినిధి కొతూరి సునీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేల భాస్కర్, ఇల్లందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యత కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ

**దేవరుప్పుల జనవరి 2, (ప్రజాజ్యోతి):–** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బత్తిని వీరయ్య ఇటీవల మృతి చెందారు. కాగా వీరయ్య కూతురు సుమలతతో చదువుకున్న స్నేహితులు గురువారం వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందించి మానవత్వం చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు తదితరులున్నారు.



# మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి





**పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు అవే వస్తాయి..**
**కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్**
**ఎల్కతుర్తి జనవరి 2 ప్రజా జ్యోతి....**

మండలంలోని ప్రతి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య నేతలు, కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యంగా కలిసి పనిచేయాలని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి ..ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో గ్రామగ్రామాన ప్రతి ఇంటింటికీ అవగాహన కల్పించాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేసింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం... సంక్రాంతికి రైతు భరోసా ఇస్తాం..గత ప్రభుత్వం గుట్టలు ,కొండలు ,రియల్ ఎస్టేట్ లకు ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లు సర్వే జరుగుతుంది..ఇల్ల కేటాయింపు లో ఎవరి ప్రమేయం ఉండదు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తాం.. మీ గ్రామాల్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం చేస్తా.కాంగ్రెస్ నేతలు గ్రామాల్లో ప్రజలకు మార్గదర్శకత్వం చేయండి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేవారు నిత్యం ప్రజల్లో ఉండాలి . మీరు కష్టపడింది .మీ వెనకాల నేనుంటా.. ప్రతి స్థానం కైవసం చేసుకుంటాం. పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు అవే వస్తాయి.. ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది ఎల్కతుర్తి కి దేవాదుల నీళ్లు తీసుకొచ్చి సాగు నీరు అందించి మండలాన్ని సస్యశ్యామలంగా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటన



**భీమదేవరపల్లి జనవరి 2 ప్రజా జ్యోతి....** సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.దేశ తొలి ఉపాధ్యాయురాలిగా మహిళలు చదువుకుంటేనే ఆ ఇంటికి వెలుగు అని చాటిన ధీశాలి సావిత్రి భాయ్ పులే అని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడి దేశంలో మొదటి మహిళా పాఠాలకు పునాదులు వేశారన్నారు.అత్యంత గౌరవనీయమైన మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరైన సావిత్రీబాయి విద్య ద్వారా స్త్రీలు అంటరానివారి అభ్యున్నతికి తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేసింది. ఆ మహనీయురాలి జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసి ఎరుకల తెగ ప్రజలకు ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలి

**పాలకమండలి ఏర్పాటు చేసి 500 కోట్లు కేటాయించాలి**
**ఇందిరమ్మ ఇళ్లలో ఎరుకలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి**
**లిబ్యాంకు తో సంబంధం లేకుండా నేరుగా ఎరుకల కులస్తులకు 10 లక్షల రుణం ఇవ్వాలి**
**ఎరుకల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు**
**బచ్చన్నపేట జనవరి 02(ప్రజాజ్యోతి):**

ఆదివాసి ఎరుకల తెగ ప్రజలకు ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని ఎరుకల హక్కుల పోరాట సమితికే ఇవ్వాలని ఎరుకల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. గురువారం ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి బచ్చన్నపేట మండల కేంద్రంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గిరిజన జనాభా దామాషా ప్రకారం ఆరు శాతం నుండి10% రిజర్వేషన్ సాధించాము నేటి కాలంలో ఎరుకల హక్కుల పోరాట సమితి నిజాయితీగా నిస్వార్థంగా ఎరుకల ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సంఘం వై హెచ్ పిఎస్ గత 27 సంవత్సరాలుగా సామాజిక న్యాయం సామాజిక గౌరవం కుల నిర్మూలన, రాజ్యాధికార లక్ష్యంగానే ఉద్యమాలను నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయ పార్టీల నేతలకు విన్నవించుకునేది ఏమిటంటే ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను ఎరుకల హక్కుల పోరాట సమితి కే ఇవ్వడం వలన అటు ప్రభుత్వ లక్ష్యం ఇటు ఎరుకల ప్రజల అభివృద్ధి ఏకకాలంలో జరుగుతుందన్నారు. ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ వెంటనే పాలక మండలి ఏర్పాటు చేసి 500. కోట్ల బడ్జెట్ కేటాయించి వై హెచ్ పి ఎస్ సంఘ సభ్యులకే పాలకమండలిలో అవకాశం కల్పించాలని .అదేవిధంగా ఆదివాసి ఎరుకల అభివృద్ధి కోసం పాలక మండలితో పాటు 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని .ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఆదివాసి ఎరుకల కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి ల్యాండ్ పర్చేస్ కింద భూమిలోని నిరుపేద ఎరుకల కుటుంబాలకు మూడెకరాల సాగు భూమి ఇవ్వాలని .పందుల పెంపకానికి ప్రతి కుటుంబానికి 20 గు%శీ%టల ప్రభుత్వ భూమిని కేటాయించి షెడ్డు నిర్మించాలని . కులవృత్తి కోల్పోయిన ప్రతి ఆదివాసిఎరుకల కుటుంబానికి వలస పోకుండా బ్యాంకుతో సంబంధం లేకుండా నేరుగా 10 లక్షల రూపాయలు రుణం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘం నాయకులు కూరాకుల రవి,మానుపాటి నరసింహులు,కూరాకుల సుభాష్,బొలుగుల యాదగిరి, కూరాకుల ప్రభాకర్, కూరాకుల మంగయ్య, కూరాకు ల చంద్రయ్య, కూరాకుల తమ్మయ్య, ˇరాకుల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసులు

**భీమదేవరపల్లి జనవరి 2 ప్రజా జ్యోతి....**



అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను ముల్కనూర్ ఎస్సై సాయిబాబు అదుపులోకి గురువారం సాయంత్రం వాన తనిఖీల్లో భాగంగా కొప్పుర్ వద్ద వెహికల్ చెకింగ్ చేయుచుండగా కొప్పూరుకు చెందిన తాళ్లపల్లి మహేష్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొప్పూరు వాగు నుండి ఇసుక తరలించుచుండగా పట్టుకొని కేసు నమోదు చేయనైనది.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమముగా ఎవరైనా ఇసుక తరలిస్తే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాళ్లవాగుపై బ్రిడ్జి కుంగుబాటు

**రాకపోకలు ఆపాలన్న ఎస్సై**
**వెంకటాపురం,జనవరి 02 (ప్రజాజ్యోతి)**



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని యాకన్నగూడెం గ్రామ శివారులోని రాళ్లవాగుపై గల బ్రిడ్జి కుంగిపోయిందని వెంకటాపురం ఎస్సై కొప్పుల.తిరుపతిరావు గురువారం రాత్రి మీడియాకు తెలియజేశారు.ఈ దారిలో భారీ వాహనాలు వెళ్తే బ్రిడ్జి కూలి వాగులో పడే ప్రమాదం ఉన్నందున ఎవరు కూడా బ్రిడ్జి మీదుగా వెళ్ళరాదని తెలిపారు.చర్ల-భద్రాచలం వైపు వెళ్లే ప్రయాణికులు ఏటునాగారం మణుగూరు మీదుగా వెళ్లాలని,అదేవిధంగా భద్రాచలం-చర్ల వైపు నుండి వచ్చే ప్రయాణికులు కూడా మణుగూరు మీదుగా రావాల్సిందిగా తెలిపారు.

## ఘనంగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు

**శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన**
**జంగిటివిద్యనాథ్,నూకల బాల్ రెడ్డి**

బచ్చన్నపేట జనవరి 02( ప్రజా జ్యోతి): జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ శాసన సభ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జన్మదినము సందర్భంగా గురువారం బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, కేక్ కటింగ్ చేసి , పండ్లు పంపిణీ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జనగామ డిసిసి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు, సీఎం సహకారంతో జనగామను మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్, కోడూరు మహాత్మ చారి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల క్యాలెండర్ ఆవిష్కరణ





**హసన్ పర్తి,జనవరి-02(ప్రజాజ్యోతి):**

ఈ రోజు గౌరవ రవాణ శాఖ మరియు బి.సి సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ క్యాంపు ఆఫీసులో, జిల్లా కలెక్టర్ కార్యాకయంలో మరియు పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జాతీయ భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రావీణ్య మరియు పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఉప రవాణా కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల తొమ్మిది ఆంశాలపై రూపొందించిన హనుమకొండ జిల్లాకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేసారు. ఈ రోడ్డు భద్రతా మాసోత్సవాల నినాదం "పర్వాః" అంటే భద్రత. మన జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రమాదాలకు ఎక్కువ కారణాలైన ఈ క్రింధి తొమ్మిది ఆంశాలపైన ప్రజలలో అవఘహన కల్పించి వాటినీ కచ్చితంగా పాటించాలని ఉప రవాణా కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల జిల్లా ప్రజలను కోరుతున్నారు ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ అడ్మిన్ రవి, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఏసీపీ సీసీఆర్బీ డేవిడ్ రాజు, ఎం.వి.ఐ లు రమేష్ రాథోడ్,వేణు గోపాల్,కిషోర్ బాబు, ఎ.యం.వి.ఐ లు ఉదయ్ మరియు శ్రావ్య, రోడ్డు భద్రత ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, సీతా రెడ్డి, నవీన్ మరియు ఇతరులు పాల్గొన్నారు 1. వేగం 2. మద్యం తాగి వాహనం నడపడం 3. దృష్టి మరల్చి డ్రైవింగ్ చేయడము 4. అలసట వల్ల 5. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన 6. ప్రమాదకరమైన డ్రైవింగ్ 7. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయడము 8. హెల్మెట్ ధరించడము 9. సీటు బెల్ట్ ధరించడము మొదటి ఎడు కారణాల వల్ల వల్ల ప్రమాదములను నియంత్రించి జరుగకుండా చూడాలని అందరు ప్రతిజ్ఞ చేసి పాటించాలని కోరుచున్నాము, అలాగే ప్రమాదములు జరిగినప్పుడు రక్షణ కోరకు ఎల్లప్పుడు హెల్మెట్ మరియూ సీటుబెల్ట్ ధరించాలని అంధరికి విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలియజేసారు.

# నేతలంతా ఐక్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవాలి





**హుస్నాబాద్ గౌరవాన్ని పెంచేలా చేస్తా మంత్రి పొన్నం ప్రభాకర్**

**భీమదేవరపల్లి జనవరి 2 ప్రజా జ్యోతి...**

మండల నేతలంతా ఐక్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవాలి.. ఎన్నికల్లో పోటీ చేసే వారు నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని శ్రీ సాయి గార్డెన్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం కి హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న%శీ% ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భీమదేవరపల్లి మండల నేతలంతా ఐక్యంగా స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవాలి.. ఎన్నికల్లో పోటీ చేసే వారు నిరంతరం ప్రజల మధ్యలో ఉండాలి అని అన్నారు. గ్రామగ్రామాన పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలి.. పార్టీ ఇచ్చే కార్యక్రమాలు,ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ఇంటింటా అవగాహన కల్పించాలి..మండలంలో ఏ గ్రామంలో సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురండి..ఇప్పటి వరకు మండలంలోని గ్రామాల్లో రోడ్లు తదితర పనులు పూర్తయ్యాయి..పెండింగ్ లో ఉన్న పనులు త్వరలోనే పూర్తవుతాయి..ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నాం..రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశాం,రైతు భరోసా త్వరలోనే ఇస్తాం ..ఈ పంట కి మాత్రమే రైతు భరోసా రాలేదు.. గతంలో వేసాం ,బిఆర్ఎస్ ఖజానా ఖాళీ చేసి అప్పులు చేసి పోయింది.ప్రతి గ్రామంలో 90 శాతం ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ వర్తిస్తుంది, మహిళలందరికీ ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం.ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుంది . సన్న వడ్ల కి 500 బోనస్ ఇచ్చాం ,గురుకుల పాఠశాలలో డైట్ చార్జీలు పెంచాం ,55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం..ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి , ఏడాదిలోనే ఇంత చేశాం.. 10 ఏళ్లుగా వీళ్ళు ఏం చేశారో గ్రామాల్లో చర్చ చేయాలి.నియోజకవర్గంలో విద్యా, వైద్యం,సాగునీటికి ప్రాధాన్యత కల్పిస్తా, హుస్నాబాద్ గౌరవాన్ని పెంచేలా చేస్తా ,ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుండాలి .. నిత్యం ప్రజల మధ్య ఉండాలి. బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది..ఇక్కడ కేంద్రమంత్రి ఉన్నారు . మన మండలానికి ఏమైనా చేశారా అని అన్నారు.గౌరవెల్లి కాలువలకు భూసేకరణ జరుగుతుంది.. భూసేకరణ కి రైతులు సహకరించాలి వ్యవసాయానికి సాగు నీరు రావాలంటే కాలువలు పూర్తి కావాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం శాఖ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**భీమదేవరపల్లి జనవరి 2 ప్రజా జ్యోతి....** టూరిజం శాఖ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని నాయకులు చైర్మన్ కు వినతిపత్రం ఇచ్చారు. గురువారం తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ని తెలంగాణ టూరిజం కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ , అవుట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. టూరిజం కార్పొరేషన్ లో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని కోరినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి తెలియజేశారు. 2025 సంవత్సరంలో టూరిజం బాగా అభివృద్ధి చెందాలని చైర్మన్ తో అన్నట్లు, ఉద్యోగుల పక్షాన కూడా పూర్తి సహకారం అందిస్తామని చెప్పినట్లు రాజమౌళి తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు శ్రీరాముల యాదవ్, ప్రణీత్, దిగంబరం, రవి, సురేష్, రమేష్, మల్లేష్ తో పాల్గొన్నారు.



# పాఠశాల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల మహా ర్యాలీ





**తెలంగాణ సాంస్కృతికత ఉట్టిపడేల వేశాధారణలతో ర్యాలీ**

**భీమదేవరపల్లి జనవరి 2 ప్రజా జ్యోతి....**

జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద గత 28 రోజులుగా సమగ్ర శిక్షఉద్యోగులు రాష్ట్ర సంఘ పిలుపుమేరకు తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రం కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి పూలమాల సమర్పించి మహా ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీలో డీఈవో కార్యాలయం ముందు అమరవీరుల స్థూపానికి పూలమాల, ప్రజా కవి కాళోజీ విగ్రహానికి పూలమాల, వినతి పత్రం అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల, వినతి పత్రం సమర్పించి తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించేలా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహా ర్యాలీలో వివిధ వేషధారణలతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖలోని సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు శివుని వేషఆధారణలో రారాజు, పోతరాజు వేషధారణ ఐఆర్పి రమేష్, రుద్రమదేవిగా మనోజ, గణపతి దేవుడిగా జ్యోతి, భరతమాత వేషధారణలో రజిత, సంమక్క, సారలక్కలుగా ఇందిర, రమలు వేషధారణలతో రెండు జిల్లాల సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు మహా ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు టిపిసిసి హోదాలో హనుమకొండలో సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేసే వరకు సమ్మె విరమించేది లేదని ప్రతినపూనారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో రెండు జిల్లాల ఉద్యోగులు 927 మంది పాల్గొన్నారు.

# ముఖ్య అర్చకునికి ఘనంగా సన్మానం చేసిన తోటి అర్చకులు

**భీమదేవరపల్లి జనవరి 2 ప్రజా జ్యోతి...**

దేవాలయంలో ముఖ్య అర్చకునిగా పదోన్నతి పొందిన గుడ్ల శ్రీకాంత్ శర్మను తోటి అర్చకులు ఘనంగా సన్మానం చేశారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో గతంలో ముఖ్య అర్చకులుగా పని చేసిన నందనం సదానందం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానంలో తిరిగి శ్రీకాంత్ శర్మను నియమించినట్లు ముఖ్య అర్చకుడు మొగిలిపాలెం రాంబాబు తెలిపారు. అదేవిధంగా కంప్యూటర్ ఆపరేటర్ గా తాళ్ల పెల్లి అనూష బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అర్చకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ముఖ్య అర్చక మొగిలిపాలెం రాంబాబు , అర్చక మొగిలిపాలెం శివకుమార్ తదితరులు పాల్గొని మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీశ్రీశ్రీ అన్నమయ్య కళామండలి జిల్లా కమిటి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అన్నమయ్య కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంపటి మహేందర్ ఆధ్వర్యంలో గురువారం శ్రీశ్రీశ్రీ అన్నమయ్య కళామండలి ములుగు జిల్లా కమిటి ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ములుగు జిల్లా అధ్యక్షురాలుగా చిగిరి అరుణ, ఉపాధ్యక్షురాలుగా గుంజే కోమల, కార్యదర్శిగా ధరంసోత్ వసంత, సహాయ కార్యదర్శిగా కేలోత్ దివ్యలను ఏకైదేవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. అన్నమయ్య కళామండలి ద్వారా వివిధ కళారంగాలకు చెందిన వారికి ఉపాధి నిమిత్తం శిక్షణను అందిస్తూ వారిని మరింత నైపుణ్యం గల కళాకారులుగా తీర్చిదిద్దేలా కృషి చేస్తామని తెలిపారు. ములుగు జిల్లా నుండి వివిధ మండలాల్లోని గ్రామాల నుండి వచ్చిన సభ్యులతో పాటు వీరిని జిల్లా కమిటీ ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు.



# శబరిమలకు బైలెల్లిన స్వాములు



– కుటుంబ సభ్యుల సమక్షంలో ఇరుముడి కట్టిన స్వాములు

**వరంగల్ సిటీ, జనవరి 2(ప్రజాజ్యోతి):** అత్యంత భక్తిశ్రద్ధలతో నియమనిష్టతో అయ్యప్ప స్వామి మండల దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమలకు వెళ్లే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. భక్తితో ఒక ముడి.. శ్రద్ధతో మరో ముడి వేసి ఇరుముడితో వడివడిగా శబరిమలైకు బయలు దేరారు. గురువారం నగరంలోని రంగశాయిపేటలోని వడ్లవాడలో గల రామలింగేశ్వర ఆలయం వద్ద వేద పండితులు వేలిదే ప్రదీప్ శర్మ ఇరుముడి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య చికెన్ సెంటర్ యజమాని కొండ్రెడ్డి నవీన్ రెడ్డితో పాటు మరికొందరు ఈ ఇరుముడి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. అనంతరం ఇరుముడి కట్టుకున్న అయ్యప్ప స్వాములు అయ్యప్ప దర్శనం కోసం శబరిమలకు బయలుదేరారు. కార్యక్రమంలో వెలిదే ప్రదీప్ శర్మ గురుస్వామి, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కావటి కరుణాకర్, పాల రంజిత్, పవన్, భవిత్, శ్రీధర్, రాంబాబు, బిక్షపతి, మాధవ్, మనీ, రాహుల్, మనోహర్, మణిదీప్ తదితరులు ఉన్నారు.

## సీఎం ని కలిసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్

**మరిపెడ, జనవరి02(ప్రజాజ్యోతి)**



తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని కుటుంబసమేతంగా కలిసి స్వామివారి ప్రసాదం అందజేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## రెండు రోజులు నీటి సరఫరా బంద్..

**– ధర్మసాగర్ ప్రధాన పైప్ లైన్ కు కొనసాగుతున్న మరమ్మత్తు పనులు....**

**వరంగల్ సిటీ, జనవరి 2(ప్రజాజ్యోతి):** ధర్మసాగర్ నుండి వచ్చే ప్రధాన పైప్ లైన్ కు ఖిలా వరంగల్ ప్రాంతం లో లీకేజీ ఏర్పడింది. అట్టి లీకేజికి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున రెండు రోజులు (శుక్ర, శనివారాల్లో) వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధిలో నీటి సరఫరా ఉండదని బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఇట్టి పరిధిలోని ప్రాంతాలైన కరీమాబాద్, నాగమయ్య టెంపుల్, నాగేంద్ర నగర్, శివ నగర్, చింతల్, ఖిలా వరంగల్ తూర్పు కోట, మధ్య కోట, మైసయ్య నగర్, శాఖరాసి కుంట ప్రాంతాల్లో

## మామిడి ఎగుమతుల్లో

# పోటీ పడాలి

మొదటి పేజీ తరువాయి

మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం మరియు ఎగుమతికి ఉండే విధంగా పాటించవలసిన యాజమాన్య పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఏ ఎం సి కార్యదర్శి నిర్మల, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్ది సాంబయ్య, ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ వార్షికోత్సవం..

**మరిపెడ, జనవరి02(ప్రజాజ్యోతి)**

మరిపెడ మండలం బీచురాజ్ పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయ 5వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేకపూజా కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయసంస్థ మాజీచైర్మన్ గుడిపుడి నవీన్ రావు, గుగులోతు వెంకన్న, గుగులోత్ రాంబాబు, తేజావత్ రవీందర్, ముఖేష్, గుడిపూడి గోపి, దిగజర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవాలి

**పాలకుర్తి జనవరి03( ప్రజా జ్యోతి )** నియోజకవర్గ ప్రజలు గత పాలకులను ఓడించి నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి పాటుపడతారని ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డిని గెలిపించారని, నియోజకవర్గ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోని సహకరించాలని తెలంగాణ ఉద్యమకారుడు బహుజన నాయకుడు గ్యార సారంగం తెలిపారు. మండల కేంద్రంలో ఇచ్చిన ప్రెస్ నోట్ లో మాట్లాడుతూ నియోజకవర్గ నిరుద్యోగ ప్రజా సమస్య తీరుస్తారని, కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తామని నాణ్యమైన వైద్యం అందిస్తామని ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకొని వారి అభివృద్ధికి సహకరించే విధంగా పరిపాలన అందించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీనవర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని ఆశించామని అందుకు విరుద్ధంగా పరిపాలన కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటినుండి ప్రజల సమస్యలు తెలుసుకొని ఈ యొక్క వారిగా అభివృద్ధికి సహకరించాలని అన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘణంగా నిర్వహించాలి : గిరగాని క్రాంతికుమార్ గౌడ్

**కొడకండ్ల / జనగామ,** జనవరి 02 (ప్రజాజ్యోతి) : జనవరి 03వ తేది శుక్రవారం చదువుల తల్లి క్రాంతి జ్యోతి మాత సావిత్రి భాయి పూలే 193వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి, బీసీ నాయకులు, కార్యకర్తలు సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించాలని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గిరగాని క్రాంతి కుమార్ గౌడ్ గురువారం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలను ఎక్కువగా భాగస్వామ్యం చేయవలసిందిగా ఆయన కోరారు.



## ఎర్రబెల్లి అభిమాన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**వర్ధన్నపేట జనవరి 02 (ప్రజా జ్యోతి):** ఎర్రబెల్లి దయాకర్ రావు అభిమాన సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. హనుమకొండలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ నివాసంలో గురువారం ఎర్రబెల్లి దయాకర్ రావు అభిమాన సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి దయాకర్ రావు అభిమాన సంఘం అధ్యక్షురాలు చాడ మరియా సురేఖ పాల్గొన్నారు.



# మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వర్ధన్నపేట జనవరి 02 (ప్రజా జ్యోతి ):**
మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయం, వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై పండ్ల మర్చంటస్, మార్కెటింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు.మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం మరియు ఎగుమతికి ఉండే విధంగా పాటించవలసిన యాజమాన్య



పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఏ ఎం సి కార్యదర్శి నిర్మల, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్డి సాంబయ్య, ట్రేడర్స్ పాల్గొన్నారు.

# క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 02/2025**
గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఈనెల 28 29 తేదీలలో సీఎం కప్ 2024 లో భాగంగా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు కొత్త జెర్సీలను అందించినందుకు, రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు అందించి ప్రోత్సహించిన డివైస్ఓ చిర్ర రఘుకు క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ చేతుల మీదుగా క్రీడాకారులకు ప్రశంసా పత్రం, షీల్డ్ అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగంలో పాల్గొన్న క్రీడాకారులు చెల్పూర్ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు




పవనసుత, అజయ్, అక్షయ, రవళి, పూజిత, గణపురం ఆదర్శ మోడల్ పాఠశాల లోని విద్యార్థులు పసునుటి అభిరాం, సిద్ధార్థ లను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# లక్ష డప్పులు వేల గొంతుకలు వర్గీకరణకు మద్దతు

**రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను వెంటనే అమలు చేయాల్సిందే**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి**

**భూపాలపల్లి బ్యూరో జనవరి 2 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో గురువారం రోజున ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి జిల్లా ఇన్చార్జీ అంబాల చంద్రమౌళి మాదిగ హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా జరగబోతుందని అన్నారు. దానిని విజయవంతం చేసుకోవడానికి కళాకారుల యాత్ర భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ఈనెల ఏడవ తారీఖున ప్రారంభం కాబోతుందని దానికి మండలంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కుల సంఘాల నాయకులు వర్గీకరణ జరగాలని కోరుకునే ప్రతి ఒక్క ఇంటికి తాళం వేసి చంకన డబ్బు వేసుకొని కళాకారుల సన్నాహక యాత్రకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్



ఎంఎస్పి సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్, ఎం ఎస్ పి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ, జిల్లా నాయకులు సీనియర్ నాయకులూ నల్లబుగా ధర్మయ్య, తూటీచర్ల దుర్గయ్య మాదిగ, మహాదేవపూర్ మండల ఎం ఎస్ పి అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు, మలహర్ రావు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ, కాటారం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాజబాబు మాదిగ,మహాదేవపూర్ మండల బేడ బుడగ జంగాల అధ్యక్షులు రాజయ్య, మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి లింగాల నిఖిల్, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట సదానందం, యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ,మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు పెట్టిన వారి పై చర్యలు తీసుకోవాలి

**–వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షుడు యార బాలకృష్ణ**

**సంగెం,(ప్రజాజ్యోతి):** సంగెం గ్రామ పంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా సంగెం మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ పెట్టించిన ఫ్లెక్సీల విషయంలో వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షుడు యార బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం రోజున సంగెం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ నెలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఫిర్యాదు చేసినారని, స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో రాజు కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీలో అన్ని పార్టీల వారితో అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేసి ఇక నుండి సంగెం మండల కేంద్రంలోని ప్రభుత్వ స్థలాల్లో రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను ఎవ్వరు పెట్టకూడదని తీర్మానం చేశారు.కానీ అట్టి తీర్మానానికి వ్యతిరేకంగా కొన్ని రోజుల క్రితం సంగెం కూడలి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు వెలిసినాయని తెలిపారు.ఈ విషయం పై గ్రామ పంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు పెట్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సంగెం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కు వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షుడు యార బాలకృష్ణ ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ జాగృతి అధ్యక్షుడు మునుకుంట్ల చంద్రశేఖర్,సంగెం మండల బీఆర్ఎస్ యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,బొమ్మాల శంకర్,పాశాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# అన్ని గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 02 2025**
గణపురం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు గణపురం మండలం అన్ని గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు అన్నారు. ఈరోజు గురువారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా మైలారం గ్రామంలో రూ.37.72 లక్షల ఎఫ్డీఆర్ నిధులతో ఎస్ఆర్ఎస్పి – 34%=% కాలువ శాశ్వత మరమ్మత్తు పనులను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బుర్రకాయలగూడెంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన జీపీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం గణపురం లో రూ.20 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీతారాంపూర్ లో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.రూ.10 లక్షలతో ధర్మారావుపేట లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బస్వరాజుపల్లిలో రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చివరగా, చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో రూ.5 లక్షలతో ఈద్గా లో సీసీ ఫ్లోరింగ్ మరియు రూ.5 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతారాంపూర్ లో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ%ొ% సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు. సదరు గుత్తేదార్లు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం


**చిట్యాల( ప్రజా జ్యోతి )జనవరి 2,** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల యందు గురువారం సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై జి శ్రావణ్ కుమార్ ఆదేశాను సార్ కానిస్టేబుల్ సైబర్ వారియర్ లాల్ సింగ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలు ఆన్లైన్ మోసాలు, సైబర్ స్టాకింగ్, క్రెడిట్ కార్డ్, నెట్వర్క్ కంప్యూటర్ హ్యాకింగ్, పలు రకాలైన సైబర్ నేరాలు గురించి పూర్తిగా తెలుసుకొని సంబంధిత కంప్యూటర్ సాఫ్ట్వేర్లకు పాస్వర్డ్ లను భద్రపరచుకోవాలని అన్నారు సైబర్ క్రైమ్ ద్వారా అకౌంట్లోని నగదు పోయినట్లయితే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కి కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ లింగన్న సందీప్ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు



# గ్రామపంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు పెట్టిన వారి పై చర్యలు తీసుకోవాలి

**– వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షుడు యార బాలకృష్ణ**

**సంగెం,(ప్రజాజ్యోతి):** సంగెం గ్రామ పంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా సంగెం మండల కేంద్రంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ పెట్టించిన ఫ్లెక్సీల విషయంలో వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షుడు యార బాలకృష్ణ అధ్వర్యంలో గురువారం రోజున సంగెం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కు పిర్యాదు చేశారు.పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ నెలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు పిర్యాదు చేసినారని, స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో రాజు కుమార్ అధ్వర్యంలో గ్రామ పంచాయితీలో అన్ని పార్టీల వారితో అత్యవసర మీటింగ్ ఏర్పాటు చేసి ఇక నుండి సంగెం మండల కేంద్రంలోనీ ప్రభుత్వ స్థలాల్లో రాజకీయ పార్టీలకు చెందిన ఫ్లెక్సీలను ఎవ్వరు పెట్టకూడదని తీర్మానం చేశారు.కానీ అట్టి తీర్మానానికి వ్యతిరేకంగా కొన్ని రోజుల క్రితం సంగెం కూడలి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలు వెలిసినాయని తెలిపారు.ఈ విషయం పై గ్రామ పంచాయితీ తీర్మానానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు




పెట్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సంగెం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కు వరంగల్ జిల్లా జాగృతి అధ్యక్షుడు యార బాలకృష్ణ పిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ జాగృతి అధ్యక్షుడు మునుకుంట్ల చంద్రశేఖర్,సంగెం మండల బీఆర్ఎస్ యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,బొమ్మాల శంకర్,పొశాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# సంగెం మండలంలోని అన్ని గ్రామాల యూత్ కమిటీలు రద్దు..!

**– యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్**



**సంగెం,(ప్రజాజ్యోతి):** పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం సంగెం మండలంలోని అన్ని గ్రామాల యూత్ కమిటీలు రద్దు చేసినట్లు మండల అధ్యక్షులు రమేష్ నాయక్ తెలిపారు.ఈ సంక్రాంతికి నూతన కమిటీలను వేయడం జరుగుతుందని ,అప్పటివరకు ఎవరూ కూడా తమ పాత పదవులను పెట్టకూడదని హెచ్చరించారు.ప్రోటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీలు గాని ఏ కార్యక్రమాలు గాని నిర్వహించకూడదని తెలిపారు

# మాజీ ఎమ్మెల్యే పొదెం.వీరయ్య జన్మదిన వేడుకలు



**– ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు**

**వెంకటాపురం,జనవరి 02 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ప్రభుత్వ అతిథిగృహం ఆవరణలో గురువారం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత అటవీ కార్పొరేషన్ చైర్మన్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పొదెం.వీరయ్య జన్మదిన వేడుకలను వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,బాణసంచ కాల్చి,మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,జిల్లా ఉపాధ్యక్షులు మన్యం.సునీల్ బాబు,బి-బ్లాక్ అధ్యక్షులు చిడెం.సాంబశివరావు,యువ నాయకులు బాలసాని.వేణు,యూత్ అధ్యక్షులు చిట్టెం.సాయికృష్ణ, సీనియర్ నాయకులు కాల్వ.సుందర్రావు పల్నాటి.నాగేశ్వరరావు,మద్దుకూరి.ప్రసాద్,మాజీ ఎంపీటీసీలు గార్లపాటి.రవి,కొండపర్తి.సీతాదే వి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాధనపల్లి.శ్రీనివాస్,నాయకులు ఉప్పల.హరి,మురళి, నాగేశ్వరరావు,రమేష్,కిరణ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వధించిన మాజీ ఎమ్మెల్యే మోలుగురి బిక్షపతి



**మొగుళ్లపల్లి డిసెంబర్ 02 ప్రజాజ్యోతి** వేముల కిరణ్ గౌడ్ కుమార్తె వేముల నివేదిత జన్మదినం సందర్భంగా పరకాలలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో గురువారం అయ్యప్ప దేవస్థాన 13వ వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప భక్తులు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా వేముల కిరణ్ గౌడ్-సంధ్య దంపతులు అయ్యప్ప స్వాములకు 25కేజీల రైస్ బ్యాగ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప దేవస్థాన కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి చిన్నారి నివేదితను ఆశీర్వధించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇసుక ర్యాంపు నిర్వహణపై ఎంపీడీఓకు వినతి

**వాజేడు, జనవరి 2, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలపరిధిలోని చెరుకూరు గ్రామానికి మంజూరైన ఇసుక ర్యాంపు నిర్వహణ కొనసాగించాలని అక్కడి గిరిజనులు ఎంపీడీఓ విజయకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల పీస గ్రామసభ నిర్వహించి గ్రామసభ ఆమోదం పొందిన తర్వాత కొంతమంది రేగులపాడు గ్రామానికి చెందిన గిరిజనులు ఇసుక ర్యాంపు నిర్వహించవద్దంటూ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని, గిరిజనులందరికి ఉపయోగపడి గిరిజన కుటుంబాలకు ఆదాయం సమకూర్చే ఇసుక క్వారీని నిర్వహించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చెరుకూరు గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.




# కూతురి జ్ఞాపకార్థం తల్లి తండ్రులు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ లు పంపిని

**టేకుమట్ల జనవరి 02 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలోని ఆనందపు లావణ్య రాజేందర్ దంపతుల కుమార్తె క్రీ:శే: ఆనందపు అక్షర స్మారకార్థం జన్మదిన సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ పిల్లలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పలకలు, పండ్లు,స్విట్స్ పంపిని చేశారు.వారికి ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ కృతజ్ఞతలు తెలిపారు.



# సమ్మెకు దిగిన సివిల్ సప్లై కార్మికులు

**– మద్దతు ప్రకటించిన సిపిఐ నాయకులు**

**వెంకటాపురం,జనవరి 02(ప్రజా జ్యోతి)**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం సమస్యలు పరిష్కరించాలని మండలంలోని సివిల్ సప్లై కార్మికులు చేస్తున్న సమ్మకు గురువారం సీపీఐ ములుగు జిల్లా ప్రధానకార్యదర్శి తోట.మల్లికార్జునరావు పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత సంవత్సరం అక్టోబర్ 26న హమాలీల సమస్యలపై రాష్ట్ర కార్యదర్శిని కలిసి పెరుగుతున్న ధరల కనుగుణంగా క్వింటాలు బస్తాకు26.రూ బదులు 29.రూ పెంచాలని దరఖాస్తు చేసుకున్న సంఘ నాయకులకు అధికారులు డిసెంబర్18 నాటికి జి.ఓ విడుదల చేసి మీ డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అన్నారు.ఇచ్చిన గడువుకు డిమాండ్లు పరిష్కారం కాకపోతే నూతన సంవత్సరం ఒకటవ తేదీ నుండి సమ్మెకు వెళ్తామని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని




తెలియజేశారు.సివిల్ సప్లై కార్మికులకు,స్వీపర్లకు10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని,కొత్త జి.ఓ విడుదల చేసి పెంచిన చార్జీల ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లై కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని చేయకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కట్ల.రాజు ,కె.రాంబాబు ,కె.సోమరాజు ,పి.రామకృష్ణ, కె.వెంకటేశ్వర్లు,పి.గిరిబాబు తదితర కార్మికులు పాల్గొన్నారు.